ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 09.06.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ వరుసగా 3వ సారి దేశ ప్రధానమంత్రిగా ఈ సాయంత్రం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిజెపి, ఇతర ఎన్ డి ఏ పక్షాల నుంచి 52 మంది కొత్త మంత్రులు కూడా మోదీతో పాటు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.
2. తెలంగాణ నుంచి ప్రస్తుత కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి కూడా మంత్రివర్గంలో చోటు కల్పించనున్నట్లు తెలిసింది.
3. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనర్హులకు ఇచ్చిన పింఛన్లను రద్దు చేయనున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.
4. నైరుతి రుతుపవనాలు తెలంగాణ అంతటా విస్తరించడంతో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

--------

**PM – SWEARING :**

బిజెపి సీనియర్ నాయకులు నరేంద్రమోదీ వరుసగా 3వ సారి దేశ ప్రధానమంత్రిగా ఈ సాయంత్రం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సాయంత్రం రాష్ట్రపతి భవన్ లో కొత్త కేంద్ర మంత్రివర్గం చేత కూడా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము ప్రమాణం  చేయించనున్నారు. సాయంత్రం 7 గంటల 15 నిమిషాలకు ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుంది. పొరుగు దేశాల నుంచి,

హిందూమహా సముద్ర ప్రాంతం నుంచి పలువురు నాయకులు నరేంద్రమోదీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి విచ్చేస్తున్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘే, మాల్దీవుల అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ముయిజు, సీషెల్స్ ఉపాధ్యక్షులు అహమ్మద్ అఫీఫ్, బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా, మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జుగనాథ్, నేపాల్ ప్రధానమంత్రి పుష్పకమల్ దహల్ ప్రచండ, భూటాన్ ప్రధానమంత్రి షేరింగ్ తోబ్ గే, ఈ కార్యక్రమానికి హాజరవుతారు. ప్రధానమంత్రిగా నియమితులైన  నరేంద్రమోదీ ఢిల్లీలోని తమ నివాసంలో ఈరోజు తేనీటి విందు ఇచ్చారు. ఈ విందుకు బిజెపి నాయకులు అమిత్ షా, జె.పి. నడ్డా, డాక్టర్ ఎస్. జైశంకర్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్, పీయూష్ గోయెల్, జ్యోతిరాదిత్య సింధియా, కిరణ్ రిజిజు తదితరులు హాజరయ్యారు. అంతకుముందు నరేంద్రమోదీ ఉదయం రాజ్ ఘాట్ లో మహాత్మాగాంధీకి, సదైవ్ అటల్ వద్ద మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయికి శ్రద్ధాంజలి ఘటించారు. యుద్ధ స్మారకం వద్ద కూడా మోదీ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. నరేంద్రమోదీ ప్రమాణస్వీకార నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. స్థానిక పోలీసులతో పాటు అనుబంధ దళాలను, జాతీయ భద్రతా కమాండర్లను, డ్రోన్లు, స్నైపర్లను కీలక ప్రాంతాల్లో మోహరించారు. ఢిల్లీని 'నో ఫ్లై జోన్' గా ప్రకటించారు. రాష్ట్రపతి భవన్ లోపల, వెలుపల మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు.

**NSD**

**CABINET REVISED**

కాగా రక్షణ, హోం, ఆర్థిక, వాణిజ్య, విదేశీవ్యవహారాలు, లోక్ సభ స్పీకర్ వంటి కీలకమైన శాఖలను బిజెపి అధీనంలోనే  ఉంచుకునే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి ప్రస్తుత కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కొనసాగిస్తూనే కొత్తగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కి సహాయమంత్రి స్థానం కల్పించవచ్చు. ధర్మపురి అరవింద్, ఈటెల రాజేందర్, డి.కె.అరుణలకు ప్రస్తుతం మంత్రి పదవి దక్కే అవకాశం లేదు. వీరిలో ఒకరిని మరికొన్ని నెలల్లో రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవిలో నియమించవచ్చునని భావిస్తున్నారు. ప్రస్తుతానికి కిషన్ రెడ్డి పార్టీ

అధ్యక్షునిగా కొనసాగవచ్చు. ఆంధ్రప్రదేశ్ నుంచి టిడిపీ శ్రీకాకుళం ఎంపీ కె.రామ్మోహన్ నాయుడుకు క్యాబినెట్ మంత్రి పదవి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కు సహాయమంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. బిజెపి కోటాలో ఆంధప్రదేశ్ నుంచి భూపతిరాజు శ్రీనివాసవర్మను సహాయమంత్రిగా నియమించే అవకాశం ఉంది. మొత్తంమీద విస్తరణ దిశగా సాగుతున్న పార్టీలో పాతవారిని విస్మరించరాదని బిజెపి అధిష్టానం ఆలోచిస్తున్నట్లు ఉంది.

**MSL**

**LIVE**

రాష్ట్రపతి భవన్లో జరిగే ప్రధానమంత్రి, ఇతర కేంద్ర మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమంపై ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం ఈ సాయంత్రం 6 గంటల 45 నిమిషాల నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంపై ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి తెలుగులో వ్యాఖ్యానం వినవచ్చు. ఈ కారణంగా ఈ సాయంత్రం 7.05 కు ప్రసారం కావలసిన జాతీయ తెలుగువార్తలు రాత్రి ఎనిమిదిన్నరకు గానీ, లేదా ప్రత్యక్ష ప్రసారం కొనసాగితే తొమ్మిదిన్నరకు గానీ ప్రసారమవుతాయి.

**DESK**

**PONGULETI**

గత ప్రభుత్వం అనర్హులకు ఇచ్చిన పింఛన్లను రద్దు చేయనున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఎప్పటికప్పుడు భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలవారీగా సమావేశాలు జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

**DESK**

**KALESHARAM**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ఆనకట్టల నిర్మాణం విషయంలో విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకీ చంద్ర ఘోష్ రేపటినుంచి ఆరురోజుల పాటు

సమావేశాలు జరుపుతారు. జస్టిస్ ఘోష్ నిన్న సుందిళ్ళ బరాజ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. కాగా మేడిగడ్డ 7వ బ్లాక్ లో సెంట్రల్ సాయిల్, మెటీరియల్స్, రీసర్చ్ సెంటర్స్ పరీక్షలు కొనసాగిస్తున్నాయి.

**DESK**

**AAROGYA SREE**

యాంజియోగ్రామ్ వంటి ఖరీదైన 65 కొత్త వైద్య చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ప్రభుత్వం 487 కోట్ల రూపాయలు విడుదల చేసింది.

**DESK**

**GROUP-1**

రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరిగింది. కొన్ని చోట్ల అభ్యర్ధులు పరీక్షా కేంద్రాలకు ఆలస్యంగా రావడంతో వారిని అనుమతించలేదు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల నియామకానికి ఈ పరీక్ష నిర్వహించారు. సుమారు 4 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు.

**DESK**

**PG ECET**

పీజీ ఈసెట్ పరీక్షలు రేపటి నుంచి ఈ నెల 13వ తేదీ వరకు జెఎన్టీయు ఆధ్వర్యంలో హైదరాబాద్, వరంగల్ కేంద్రాల్లో జరుగుతాయి. సుమారు 22 వేల 712 మంది పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారు. 19 సబ్జెక్టుల్లో రెండు సెషన్లుగా ఆన్ లైన్ ద్వారా ఈ పరీక్షలు నిర్వహిస్తారు.

**DESK**

**AMBEDKAR**

ఆసిఫాబాద్ జిల్లా బూరుగుడ గ్రామంలో నెలకొల్పిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి ఈరోజు ఆవిష్కరించారు. గ్రామ సంఘం ఈ విగ్రహాన్ని నెలకొల్పింది. పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా అంబేద్కర్ కు నివాళులర్పించారు.

**PTC**

**WEATHER**

నైరుతి రుతుపవనాలు తెలంగాణ అంతటా విస్తరించాయి. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవవచ్చునని పేర్కొంటూ ... ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**DESK**

**JANAGOM**

ఎన్నికల నియమావళి కారణంగా నిలిచిపోయిన ప్రజావాణిని రేపటి నుంచి ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**DESK**

**RAMOJI**

నిన్న కన్ను మూసిన రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో పూర్తయ్యాయి. పోలీసుల గౌరవ వందనం అనంతరం ఆయన పెద్ద కుమారుడు కిరణ్ అంత్యక్రియలు నిర్వహించారు. ఉదయం ఫిలింసిటీలోని నివాసం నుంచి రామోజీరావు అంతిమయాత్ర 4 కిలోమీటర్ల వరకు సాగి స్మృతివనం

చేరుకుంది. పలువురు రాజకీయనాయకులు, ఇతర ప్రముఖులు, రామోజీ గ్రూప్ సంస్థల ఉద్యోగులు విషణ్ణ వదనాలతో అంత్యక్రియల్లో పాల్గొని ఆయనకు కడసారి వీడ్కోలు పలికారు.

**DESK**

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 9th JUNE, 2024**

**JNR: MGL** **PAGE NO: 01**

**PM- SWEARING:** BIP senior leader Narendra Modi will take oath as the Prime Minister of India this evening for the third consecutive term. The new Union Council of Ministers will also be administered the Oath of Office and Secrecy by President Droupadi Murmu at Rashtrapati Bhawan . The swearing-in ceremony will be held at 7:15 PM in the evening. Several leaders from neighbouring countries and Indian Ocean region are attending the swearing-in ceremony of Narendra Modi. President of Sri Lanka Ranil Wickremesinghe, President of Maldives Dr. Mohamed Muizzu, Vice-President of Seychelles Ahmed Afif, Prime Minister of Bangladesh Sheikh Hasina, Prime Minister of Mauritius Pravind Kumar Jugnauth, Prime Minister of Nepal Pushpa Kamal Dahal 'Prachanda' and Prime Minister of Bhutan Tshering Tobgay will attend the ceremony.

Prime Minister-designate Narendra Modi hosted high tea at his residence in Delhi ahead of his swearing in ceremony. BJP leaders Amit Shah, JP Nadda, Dr S Jaishankar, Nirmala Sitharaman, Nitin Gadkari, Dharmendra Pradhan, Piyush Goyal, Jyotiraditya Scindia, Kiren Rijiju, were among those who attended the high tea. Earlier in the morning, Prime Narendra Modi paid homage to Mahatma Gandhi at Rajghat and Former Prime Minister Atal Bihari Vajpayee at Sadaiv Atal in New Delhi. Modi also laid wreath at the National War Memorial. Security has been beefed up across the national capital ahead of Narendra Modi's swearing-in